# పట్టణ ఇందిరా క్రాంతి పథం – మెప్మా, అనంతపురము

భారత దేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమును అగ్రగామిగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘముల (యస్.హెచ్.జి) ద్వారా పేద, నిరుపేద, బడుగు బలహీన మరియు ఆర్థికంగా వెనుకబడిన అన్ని వర్గాల మహిళలలో సాధికారత మరియు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు పట్టణ ఇందిరా క్రాంతి పథం మెప్మా ప్రాజెక్టును 01.9.2007లో ఈ స్థాపించబడి పురపాలక సంఘాల ద్వారా పట్టణ పేదరిక నిర్మూలన పథకములు అమలు చేయుచున్నది. 2010-11 సం. మార్చి 31 నాటికి అనంతపురము జిల్లా నందు సాధించిన ప్రగతి.

## 1. మహిళా స్వయం సహాయక సంఘములు:

- 2010-11 సం.నికి గాను 201 స్వయం సహాయక సంఘములు (యస్.హెచ్.జి) ఏర్పాటు చేయడమైనది. ఇందులో 2010 సభ్యులు కలరు
- మెప్మా మొదటి నుండి ఇప్పటి వరకు 10921 స్వయం సహాయక సంఘములు (యస్.హెచ్.జి) ఏర్పాటు చేయడమైనది. ఇందులో 109621 సభ్యులు కలరు.

## 2. బ్యాంకుల ద్వారా అర్హత కలిగిన స్వయం సహాయక సంఘములకు ఋణాల పంపిణీ:

- మెప్మా మొదటి నుండి ఇప్పటి వరకు రూ. 233.40 కోట్ల ఋణము స్వయం సహాయక సంఘములకు మంజూరు చేయడమైనది.
- మంజూరు చేసిన ఋణములలో 98% శాతము సంఘములచే తిరిగి వసూలు చేయబడినవి.
- 2010-11సం. మార్చి 31 నాటికి గాను రూ. 85.36 కోట్ల ఋణము 3929 స్వయం సహాయక సంఘములకు మంజూరు చేయడమైనది. (2010-11 సం.నికి గాను రూ.66.04 కోట్లు ఋణము లక్ష్యంగా నిర్ణయించడమైనది.) లక్ష్యముపైన ఆర్థిక ప్రగతి 129.26 శాతము సాధించబడినది.
- ధర్మవరము పురపాలక సంఘమును సంపూర్ణ ఆర్థిక పరిపుష్టి (టి.ఎఫ్.ఐ.) పట్టణముగా గుర్తించ బడినది. ఇంతవరకు 725 సంఘముల సూక్ష్మఋణ ప్రణాళిక తయారు చేయబడినది. వీటికి గాను రూ.25.17 కోట్ల ఋణము 574 స్వయం సహాయక సంఘములకు ఋణము విడుదల చేయబడినది.

## 3. పావలా వడ్డీ:

- 2007-08 సం.నికి గాను రూ. 131.71 లక్షలు పావలా వడ్డీ స్వయం సహాయక సంఘములకు మంజూరు చేయడమైనది.
- 2008-09 సం.నికి గాను రూ. 2.46 కోట్ల పావలా వడ్డీ ప్రతిపాదనలు సమర్పించడమైనది. ఇందుకు గాను రూ. 63.09 లక్షలు పావలా వడ్డీ స్వయం సహాయక సంఘములకు మరియు 2009-10 సం.లో రూ.625.00 లక్షలు మంజూరు చేయడమైనది.

## 4. వై.యస్.ఆర్. అభయహస్తం:

స్వయం సహాయక సంఘములలో ఉన్న సభ్యులకు సాంఘిక భద్రత భీమా పథకం (అభయహస్తం) కల్పించుట.

- 15916 సభ్యులు వారి యొక్క ప్రీమియము చెల్లించడమైనది.
- అర్హులైన సభ్యులకు (677) నవంబరు 2009 నుండి ఇప్పటి వరకు మరియు కొత్త సభ్యులు 279 మంది ఏప్రిల్ నెల నుండి మొత్తము 956 మంది నెలకు పింఛను రూ.500/- ప్రకారము చెల్లించడమైనది.

## 5. జీవనోపాదులు (లైవ్లిహుడ్స్) – రాజీవ్ ఉద్యోగ శ్రీ:

పట్టణ ఇందిరా క్రాంతి పథం (మెప్మా)లో భాగంగా జీవనోపాదుల విభాగం కూడా ఒకటి అమలు చేయుచున్నది. ఈ విభాగం ద్వారా నిరుద్యోగ యువతకు రాజీవ్ ఉద్యోగ శ్రీ పథకంలో, కొన్ని ఎంపిక చేసిన అంశాలయందు స్వల్పకాలిక శిక్షణలు ఇచ్చి, ప్రైవేటు రంగాలలో తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించవలెనని సంకల్పించడమైనది. ఇందులో భాగంగా 2010-11 సం.నికి గాను 1250 మంది నిరుద్యోగ యువతకు శిక్షణలు ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పించవలెనని నిర్దేశించడమైనది.

- 2008 నుండి 2010 వరకు 2552 మంది యువతకు రాజీవ్ ఉద్యోగ శ్రీ పథకం క్రింద శిక్షణలు యిచ్చి 1958 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమైనది.
- 2010-11 సం. మార్చి 31 నాటికి గాను 1255 మంది యువతకు శిక్షణా కార్యక్రమం జరుగుతున్నది. 841 మంది నిరుద్యోగ యువతకు శిక్షణలు ఇచ్చి 425 మంది నిరుద్యోగ యువతకు శిక్షణలు ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడమైనది మిగిలిన వారికి కూడా శిక్షణా కార్యక్రామాలు పూర్తి అయిన తరువాత తగిన ఉపాధి చూపబడును.

## 6. స్వయం ఉపాధి పథకము:

ఈ పథకంలో భాగంగా నిరుపేద వర్గాల వారికి రూ.50,000/- నుండి రూ.2.00 లక్షల వరకు 25% సబ్సిడితో కూడిన బ్యాంకు ఋణం పొందే విధంగా ఏర్పాటు చేసి వారికి స్వయం ఉపాధి కొరకు బాటలు వేయాలని సంకల్పించడమైనది. 2010-11 సం.నికి గాను 450 మందికి ఋణాలు అందజేయుటకు లక్ష్యాలు నిర్దేశించడమైనది.

- 2008 నుండి 2010 వరకు 1348 మంది పట్టణ ప్రాంత నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకము క్రింద ఋణములు పొందుటకు ప్రతిపాదనలు పంపగా 1038 మంది ఋణాలు పొంది ఉన్నారు.
- 2010-11 సం.నికి గాను మార్చి 31 నాటికి మొత్తము 472 మంది స్వయం ఉపాధి పథకము క్రింద ఋణములు పొందుటకు ప్రతిపాదనలు పంపడమైనది. వీరిలో 361 మందికి ఋణాలు పొందడమైనది మిగిలిన వారికి కూడా త్వరలో ఋణాలు పొందేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## 7. జనశ్రీ భీమ యోజన పథకము (జె.బి.వై. / ఓ.జి.ఐ ఇన్సూరెన్స్):

- 2010-11 సం. డిశంబరు నాటికి 174 మంది జనశ్రీ భీమ యోజన పథకము (జె.బి.వై.) / ఓ.జి.ఐ పథకం క్రింద ఇన్సూరెన్స్ పొందడమైనది.
- 2009-10 సం. నాటికి రూ. 56.72 లక్షలు జనశ్రీ భీమ యోజన పథకము (జె.బి.వై.) / ఓ.జి.ఐ పథకం క్రింద ఇన్సూరెన్స్ మంజూరు చేయడమైనది.
- 2009-10 సం. నాటికి 2931 మంది జనశ్రీ భీమ యోజన పథకము (జె.బి.వై.) పథకము కింద స్కాలర్ షిప్‌లు మంజూరు చేయడమైనది.
- 2009-10 సం. నాటికి రూ. 16.98 లక్షలు జనశ్రీ భీమ యోజన పథకము (జె.బి.వై.) పథకము కింద స్కాలర్ షిప్‌లు మంజూరు చేయడమైనది.

## 8. వికలాంగుల స్వయం సహాయక సంఘాలు:

- మెప్మా మొదటి నుండి ఇప్పటి వరకు 536 వికలాంగుల స్వయం సహాయక సంఘములు (యస్.హెచ్.జి) ఏర్పాటు చేయడమైనది.
- 2008 నుండి 2010 వరకు గాను 467 వికలాంగుల స్వయం సహాయక సంఘములు (యస్.హెచ్.జి)లకు రూ.175.92 లక్షలు ఋణములు మంజూరు చేయడమైనది.
- 2010-11 సం. మార్చి 31 నాటికి గాను 44 వికలాంగుల స్వయం సహాయక సంఘములు (యస్.హెచ్.జి)లకు రూ.56.50 లక్షలు ఋణములు మంజూరు చేయడమైనది.

## 9. సమాఖ్యల ఏర్పాటు మరియు రిజిస్ట్రేషన్ (MACTS)

- ఇప్పటి వరకు మొత్తము 387 సమాఖ్యలు కలవు. 240 సమాఖ్యలు MACTS చట్టం క్రింది రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం జరిగినది. రూ.50,000/- మొదలుకొని రూ.3,50,000/- వరకు సమాఖ్యలలో కార్పస్ ఫండ్‌గా ఉన్నది. దీనిని చిన్న సంఘాల వారు అప్పులు ఇవ్వడానికి, ఆహార భద్రతకు, ఉపాధికి, చదువులకు, లావాదేవీలకు జరుపుతున్నారు.

26/6/14.

ప్రాజెక్టు డైరెక్టర్
మెప్మా (ఐ.కె.పి-అర్బన్),
అనంతపురము